


నమస్తే, నేను మీ సత్తు మరియు నా భార్య హేమ. మేము మన నగర పాలక సంస్థతో కాలవలు తీసే పని చేస్తున్నాము.

ఈ కోవిడ్ -19 మహమ్మారి సమయంలో మీలో కూడా చాలా మంది పౌరులకు ఇటువంటి సేవలను అందిస్తున్నారని నాకు తెలుసు. అందువల్లనే నావెల్ కరోనా వైరస్ నుండి మిమ్మల్ని రక్షించడానికి నేను మీతో కొన్ని భద్రతా చిట్కాలను పంచుకోవాలనుకుంటున్నాను ...

గమనిక: ఈ సూచనలు వారి రోజువారీ పనికి చెప్పేవి కావు, కాని కరోనా మహమ్మారి వ్యాపిస్తున్న సమయంలో తీసుకోవలసిన అదనపు భద్రతా చర్యలను తెలియచేయడానికి ఉద్దేశించబడ్డాయి

## మీ పని కోసం ఇంటి నుండి బయలుదేరే ముందు, మీరు తప్పకుండా

1. మీ గుర్తింపు కార్డు ధరించండి



2. ఒక సంచిలో ఉతికిన ఒక జత బట్టలు, నీళ్ళు మరియు సబ్బు మీతో తీసుకొని వెళ్ళండి



3. గాయాలను నీటికి తడవని బ్యాండ్ కప్పండి



## మీరు పనిచేసే చోటు చేరుకున్నప్పుడు, మీరు తప్పకుండా



1. కనీసం 20 సెకండ్లు సబ్బుతో చేతులు కడుక్కోవాలి

2. చేతి తొడుగులు, ముసుగు, అప్రాన్ (ముసుగు అందుబాటులో లేకపోతే, మీ ముక్కు మరియు నోటిని కప్పడానికి 2-3 పొరలలో శుభ్రమైన వస్త్రాన్ని ఉపయోగించండి)






3. ఏదేని పరికరాలను వ్యక్తిగత భద్రత సామాగ్రి ధరించిన తర్వాత ముట్టుకోండి

4. విరామ సమయాలలో చేతులు కడుక్కోవడానికి నీళ్ళు మరియు సబ్బు వెంట ఉంచుకోండి






5. త్రాగు నీరు, మధ్యాహ్న భోజనం వెంట తీసుకొని వెళ్ళండి

## మీరు మీ పనిని ప్రారంభించినప్పుడు, ఇలా చెయ్యండి...


1. సహ ఉద్యోగులు మరియు ఇతరులతో ఒక మీటరు దూరం పాటించండి




2. పరికరాలను మాత్రమే ఉపయోగించి కాలువ మరియు పరిసర ప్రాంతం నుండి శిధిలాలు మరియు చెత్తను తొలగించండి. చేతులతో దేనినీ తాకవద్దు



3. ఊడవటం, బ్లీచింగ్, మరియు క్రిమిసంహారక మందులతో ఆ ప్రాంతాన్ని పరిశుభ్ర పరచండి



## మీ స్థావరానికి తిరిగి వచ్చినప్పుడు (బదిలీ స్టేషన్, వార్డ్ కార్యాలయం, కార్యాలయం)



భద్రతా పరికరాలను తొలగించండి



ముఖము చేతులు కడుక్కోండి



బట్టలు మార్చుకొని సంచిలో వేసుకోండి



ముసుగు ధరించి ఇంటికి వెళ్ళండి





ఇంట్లో ఇతరులను కలిసే ముందు సామగ్రిని ఉతికి ఎండలో ఆరేసి, చేతులు శుభ్రంగా కడుక్కోండి

మీకు పొడి దగ్గు / జ్వరం లేదా జలుబు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి

మన భద్రతకు భరోసా ఇవ్వడం ద్వారా వైరస్ని ఓడిద్దాం